### సహకార సంఘాలు బలపడితేనే రైతులు సంతోషం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

### పేదలకు అండగా ఉండేందుకే బండి సంజయ్ ఆరాటం...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 323 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 16 నవంబర్ 2025

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి




### బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా

# ప్రసిద్ధి



- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ


**నర్మదా,నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** వేల సం.రాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...

### కూరగాయల సాగుకు

# ప్రోత్సాహం

● కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు ● రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ ● రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

### తెలంగాణ హైకోర్టు

## వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్






## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

- అనుకోకుండా జరిగిన ప్రమాదమే ...
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ

**శ్రీనగర్,నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కశ్మీర్ నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బ్లాస్ట్‌పై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ పేలుడు ఘటనలో తొమ్మిది ప్రాణాలో కోల్పోయారని.. 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ మిగతా2లో...

### ఐరాసాలో సంస్కరణలు

# చేయాలి

- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?



**న్యూఢిల్లీ, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హెూదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హెూదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతా మండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో మిగతా2లో...



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యు ఫ్యాక్చ రింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యు ఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పే స్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మిగతా2లో...

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం






## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. మిగతా2లో...

### విజయం తలకెక్కి

# రెచ్చిపోతున్నారు

- ●బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- ●మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** విజ యం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకు ంటామని ప్రకటించారు. మిగతా2లో...

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్ధపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా
# దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకాను న్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ.. పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనం, చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు.ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదన్నారు. శుక్రవారం రాత్రి 11:20 గంటల ప్రాంతంలో నౌగామ్ పోలీస్ స్టేషన్ లోపల దురదృష్టకర ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ఆయన అన్నారు. టెర్రర్ మాడ్యూల్ దర్యాప్తు సమయంలో పేలుడు పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లోని బహిరంగ ప్రదేశంలో సురక్షితంగా నిల్వ చేశారన్నారు. ప్రామాణిక దర్యాప్తు విధానంలో భాగంగా నమూనాలను సేకరిస్తున్న సమయంలో పేలుడు జరిగిందన్నారు. ఫోరెన్సిక్ టెస్ట్ కోసం నమూనాలను సేకరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు.హర్యానా ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు అస్థిరంగా, సున్నితంగా ఉన్నాయని.. ఈ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లోఖండే పేర్కొన్నారు. నమూనాలు సేకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించినట్లుగా చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై దర్యాప్తు కొనసాగుతోందని.. పేలుడులో గాయపడ్డ వారికి వెంటనే వైద్య చికిత్స కోసం తరలించినట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఈ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం సంఘీభావం తెలుపుతుందన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**హైదరాబాద్, నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# సహకార సంఘాలు బలపడితేనే రైతులు సంతోషం:ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి







**ఆత్మకూరు నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ నిర్మాణానికి భూమిపూజ, ఫర్టిలైజర్ గోదామ్, కార్యాలయ భవనానికి భూమిపూజ కార్యక్రమాలు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.తదుపరి కార్యక్రమంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా టీక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి పెంచికలపేట పిఎసిఎస్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రసంగిస్తూ, "రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు వెన్నెముక" అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ అత్యంత కీలకమని, రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్ మరియు ఇతర సేవలు అందించడంలో ఈ వ్యవస్థ పాత్ర అపారమని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున సహకార వ్యవస్థ బలోపేతం అవసరమని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు మహిళా బ్యాంకులు, డ్వాక్రా గ్రూపుల ప్రోత్సాహం వంటి చర్యలకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పరకాలలో మహిళా డైరీ స్థాపనకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.పెంచికలపేట పిఎసిఎస్ నూతన భవనం త్వరితగతిన పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చేసిన ప్రయత్నాలకు పాలకవర్గాన్ని అభినందించారు. "అభివృద్ధిలో రాజకీయాలు అడ్డంకి కాకూడదు. పనిచేసేవారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సాహం ఇస్తాను" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అధికారులు – ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని, ప్రస్తుతం జరుగుతున్న పనులకు అధికారుల సహకారం వలన ముందడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**తల్లాడ, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అలుపెరగని శ్రామికుడు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్, రాజకీయ దురంధరుడని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో వ్యవసాయ శాఖ విభాగం నుంచి రాష్ట్రానికి ఎన్నో సేవలను అందిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తిపై ప్రజల యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూన్నామని అన్నారు. ఈ జన్మదిన వేడుకలలో వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ దుందేటి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రసాద్, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉండేందుకే బండి సంజయ్ ఆరాటం...






- అందుకే సైకిల్‌ల పంపిణీ
- బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ జిల్లా,నవంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పేదలకు అండగా ఉండేందుకు ఎల్లప్పుడూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరాటపడుతుంటాడని, కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నటువంటి సైకిల్ లను శనివారం పర్లపల్లి పాఠశాల లో స్థానిక హెచ్ ఎం దేవరాజం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 18 సైకిల్ లను పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో చదువుతున్నటువంటి వారంతా పేద విద్యార్థులేనని అన్నారు. వారికి సైకిల్ కొనడమనేది ఆర్థికంగా భారం అనే విషయం దృష్ట్యా వారికి సైకిల్ లను ఉచితంగా అందిస్తే చదువు మానేయకుండా ఉంటారనే ఉద్దేశ్యం తోనే సైకిల్ లను ఇస్తున్నట్లు తెలిపారు. సైకిల్ లతో పాటుగా పరీక్ష ఫీజులు కూడా చెల్లించడమనేది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.దేశం లో ఎవ్వరూ కూడా ఇటువంటి కార్యక్రమం చేపట్టినట్లు లేదని అన్నారు.ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకునేలా తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు.రాబోయే రోజుల్లో మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపట్టెందుకు బండి సంజయ్ సిద్ధం గా ఉన్నారని తెలిపారు. సైకిల్ ల పంపిణి లో చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, పిట్టల మహేష్, గట్టు రాజు, బీజేపి కార్యకర్తలు, గ్రామస్తులు, పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.




# మోడల్ స్కూల్లో ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వారోత్సవాలు




**ఖానాపూర్ నవంబర్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో భగవాన్ బిర్సా ముండా జయంతి వారోత్సవాలు జన్ జాతీయ గౌరవ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్లో గత వారం రోజులుగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, ఆదివాసీ సంప్రదాయ కళా– సాంస్కృతిక పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రవికుమార్ భగవాన్ బిర్సా ముండా జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఆదివాసీల హక్కుల కోసం జార?ండ్‌ను కేంద్రంగా చేసుకొని బ్రిటిష్ పాలకులపై, జమీందారులపై బిర్సా ముండా చేపట్టిన ఉద్యమాలను ఆయన స్పష్టంగా వివరించారు. ఆదివాసీలు చరిత్రపరంగా అనేక విధాలుగా దోపిడికి గురవుతున్నారని, నేటికీ వారి హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బిర్సా ముండా చూపిన ఉద్యమ స్ఫూర్తి ఈ తరం విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.తరువాత ఉపాధ్యాయులు కూడా బిర్సా ముండా చేసిన సేవలు, ఆయన ఆదివాసీ సమాజం కోసం చేసిన త్యాగాలు, పోరాటాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఆదివాసీ సంప్రదాయ కళా నృత్యాలను అందంగా ప్రదర్శించగా, సందర్శకుల నుండి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాగంపేటలో ఇందిరమ్మ చివరి బిల్లు మంజూరు: ఎంపీడీఓ అద్వైత



**ఖానాపూర్ నవంబర్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం లో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో. ఖానాపూరం మండలం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన రాగం పేట గ్రామంలో కుందనపెల్లి మాదవి సంపత్ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్లును లక్ష రూపాయలు వేయడం జరిగినది. ఖానాపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ఫైనల్ రాగంపేట గ్రామంలోని సంపత్ మాధవి వాళ్ల కుటుంబానికి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంటిని పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి. వనపర్తి అద్వైత వారితో పాటు హౌసింగ్ ఏఈ నవీన మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.



**కర్నూలు నవంబర్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):**–దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా, ఆలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గాం మల్లు దొర తదితర గిరిజన నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహాట్ గ్రామంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా బ్రిటిషర్లు అన్యాయంగా విధించినపన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి అపూర్వమైన విప్లవ పోరాటం నడిపారని పేర్కొన్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన పోరాటం నేటికీ కోటానుకోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను మనం అనుసరించాలన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ నిస్వార్థ సేవ చేయాలి. చిన్న సహాయం చేసినా ప్రజలు ఎంతో పెద్దగా భావించే గుణం ఈ ప్రాంతపు ప్రజల్లో ఉందని అన్నారు. వివాదాలు, కక్షలు, సామాజిక విభేదాలు నుండి బయటపడాలంటే విద్యే మార్గం. చదువుతోనే ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. యువత చదువుతో ఎదగాలని, సమాజానికి ఉపయోగకరంగా మారాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కుషాల్ అన్న , సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భగవాన్ బిస్రా ముండ 151 జయంతి



**ఖానాపూర్ నవంబర్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద భగవాన్ బిస్రా ముండ 151 జయంతి సందర్భంగా ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా ఐఏఎస్ ఆదేశానుసారము మంగళవారిపేట లో గ్రామ సభ నిర్వహించి బిర్సా ముండా చిత్రపటాని పూలమాలవేసి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగినది ఆదివాసికి గిరిజన సమాజాని కి బ్రిటిష్ ప్రభుత్వం భూములపై భూమిశిస్తు కట్టాలని ప్రజలను బలోపేత పెడుతూ దౌర్జన్యం గురిచేస్తూ వేధిస్తుంటే అతి చిన్న వయసులో బ్రిటిష్ ప్రభుత్వం ఎదురు తిరిగి బ్రిటిష్ ప్రభుత్వం ఎదురు తిరిగి పోరాడి వీరమరణం పొందినాడు అందుచేత భారతదేశం అన్ని రాష్ట్రాలలో 15వ నవంబర్ 2025న బిర్సా ముండ జయంతి జరపాలని ఆదేశాలు చారి చేయడమైనది గొంది నాగేశ్వరావు తెలిపారు.

## ఘనంగా కరీంనగర్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు...



**కరీంనగర్,నవంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి,వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నాయకుడిగా పలు శాఖలకు మంత్రిగా కొనసాగుతూ నిరంతరం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు తుమ్మల నాగేశ్వర్ రావు అని కొనియాడారు. వారు మున్ముందు కూడా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,లాయక్,దండి రవీందర్,అబ్దుల్ రహమాన్,షబానా మహమ్మద్,అస్థాపురం రమేష్,నాగుల సతీష్,మిరాజ్,మాసుం ఖాన్,ఆంజనేయులు, భారీ,బషీర్,ఖలీల్,నదీమ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పర్యటనలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్..



**కరీంనగర్ టౌన్ నవంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో పర్యటించారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ చేరుకున్న మంత్రి, కోతిరాంపూర్‌లోని మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పడిశెట్టి భూమయ్య కుమారుడు సాయి చరణ్ – రమ్యల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో తాను బిజీగా ఉన్న కారణంగా గత కొన్ని రోజులుగా పలు కార్యక్రమాలు, శుభకార్యాలకు హాజరు కాలేకపోయానని, కరీంనగర్‌లో తన ఆప్తులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఈ సందర్భంగా కలిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రితో పాటు పీసీసీ కార్యదర్శి డాక్టర్ అంజన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మూడు ముళ్ళతో ఒక్కటవుతున్న వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధీ, నవంబర్ 15(పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన గార్డెన్ లో ముత్తారం గ్రామ మాజీ ఎంపీటీసీ మానస భాస్కర్ చెల్లి వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలుఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని వరుడు -వధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని, వారి జీవితాల్లో సువర్ణయుగం మొదలుకావాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీర్వదించారు..

## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదాద్రి నవంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ యాదాద్రి భువనగిరి జిల్లా జి వీరారెడ్డి ఆలేరు తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు మరియు ఓటర్ మ్యాపింగ్ ను పరిశీలించి బిఎల్ఓ మరియు బిఎల్ఓ సూపర్వైజర్లకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.వీరితోపాటు తహసీల్దార్ ఆంజనేయులు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆదాయానికి పెంచుకోవచ్చు...





### • మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...



**ఇల్లంతకుంట,నవంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** శనివారం ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ లో మత్స్యచేపపిల్లలను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నదని, మత్స్య కారుల అభివృద్ధి కోసం ముఖయంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు.గుత్తేదారులకు ఇవ్వకుండా మత్స్యశాఖ అధికారులతో కలిసి ఆయన చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపపిల్లల పెంపకాలను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వమే రిజర్వాయర్లు, చెరువుల్లో ఉచితంగానే చేపపిల్లలను వదలుతోందన్నారు. చేపల చెరువులను దళారులకు అప్పగించకుండా మత్స్యకారులే స్వయంగా స్వయంగా చేప పిల్లల పెంపకం చేపట్టాలన్నారు. చెరువుల్లో వదిలిన చేప పిల్లలు పెరిగి పెద్ద అయిన తర్వాత మత్స్యకారులు వాటి విక్రయాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ తద్వారా వారి సంపాదన శక్తిని పెంచుతున్నదన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్నదన్నారు.చేపల వేట వృత్తిగా జీవిస్తున్న కుటుంబాల వారి సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. **అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తోందని, ఆ కోవలోనే అనంతగరి అంగన్వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్టు ఆయన వివరించారు. **రేపాకలో....** ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, అందులో భాగంగానే డ్రైనేజీల వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, మాతంగి అనిల్, తీగల పుష్పలత,వెలిచాల జ్యోతితోపాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతారానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రాక





### • ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు హాజరు



**మానకొండూరు,నవంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇళ్ల యజమానులకు,వారి కుటుంబ సభ్యులకు వారు శుభాశీస్సులు అందజేశారు. శుభప్రదమైన కార్యక్రమానికి హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే, కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఇళ్లలో కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవన గడపాలని వారు ఆకాంక్షించారు. **ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీండ్ ల అందజేత** ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు అందజేశారు. గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీటి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ** గన్నేరువరం మండలానికి చెందిన 18 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో ఎమ్మెల్యే సదరు లబ్ధిదారులకు అందజేశారు. **కందికట్కూర్ లో...** ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. అలాగే ముస్కానీపేట గ్రామంలో అంగన్ వాడీ కేంద్ర మిగుల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, మాతంగి అనిల్, ఆకుల సత్యం, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలతతోపాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి...

### • బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.





**హుజురాబాద్,నవంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మండలం లోని పర్లపల్లి గ్రామం లో శనివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా త్వరలో జరగబోయే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుండి బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో బీజేపి రాష్ట్ర నాయకత్వం తో పాటుగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ సమ్మిళితం కానున్నారని తెలిపారు.రెండేళ్లుగా అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలనపై ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల పరంగా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ఎండగట్టుతామని అన్నారు.సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థానిక ఎంపీ ఆధ్వర్యంలో పరిధిలో జరగబోయే పాదయాత్ర లో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రతీ గ్రామం లో అలాగే మండల స్థాయిలో గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,బూర్గు శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు గట్టు రాజు,బుడిగె మహేష్,పిట్టల మహేష్,జాడి రాజు,సుద్దాల సతీష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి,మూడపల్లి కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్‌ను కలిసిన యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ ప్రతినిధులు...

**కరీంనగర్ టౌన్ నవంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్‌ను యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ (యునైటెడ్ టీమ్) ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యునైటెడ్ టీమ్ తరఫున మంత్రికి శాలువా అలంకరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్ మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా మంత్రి అజారుద్దీన్ దృష్టికి తీసుకువచ్చారు. మైనారిటీ ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ములాఖాత్‌లో యునైటెడ్ టీమ్ క్రియాశీల సభ్యులు డాక్టర్ మొహమ్మద్ అఖిల్ అహ్మద్, మొహమ్మద్ హాజీ, ఇబ్రాహీం ఖాన్, షఫీక్ పాషా, పాషా టైలర్, అలాగే డిజిటల్ రికార్డ్స్ సీఈఓ



మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

# కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మంలో రేపు ఆదివారం జరగనున్న కార్తీకమాస కమ్మ వనసమారాధనకు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి కార్యక్రమం మరింత ఘనంగా, సమగ్రంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికతో ముందుకొచ్చింది.వేదిక చుట్టుప్రక్కల 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం, సభావేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ, పిల్లలు–మహిళల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.వైరా రోడ్ నుంచి వచ్చే వాహనాలకు గొల్లగూడెం–కొత్తగూడెం రోడ్ ద్వారా ప్రత్యేక ఎంట్రీ మార్గం కల్పించారు. తోట ఎదురుగా కుడి వైపు పార్క్ చేసిన వాహనాలకు అశ్విని (ఆదిత్య) నర్సింగ్ స్కూల్ వెనుక నుంచి ఆర్టీసీ కాలనీ, మధురానగర్–1 మీదుగా గొల్లగూడెం రోడ్‌కు ఎగ్జిట్ మార్గం ఏర్పాటు చేశారు. తోట ఎడమవైపు పార్కింగ్ చేసిన వాహనాలు బృందావనం వెంచర్–ఎడ్గా వైపు నుంచి గొల్లగూడెం రోడ్‌కు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేశారు. త్రీటౌన్, వన్‌టౌన్ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలకు అల్లిపురం రోడ్, చిన్న తోట ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ కల్పించారు.ఈ వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో సహా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా కమ్మ వనసమారాధన రూపుదిద్దుకుంటోంది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, యువత, మహిళలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, వివిధ సంస్థల చైర్మన్లు, జిల్లా నాయకులు తదితరులు హాజరుకానున్నారు. కార్తీకమాస ఆధ్యాత్మికత, తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించేలా ఈ వనసమారాధన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

# నేడు అభ్యుదయ రచయితల సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 15 (పీసిడబ్ల్యు న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా అభ్యుదయ రచయితల సమావేశం ఈనెల 16న ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ పాత్ర, సాధించిన విజయాలు, చారిత్రాత్మక పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు పాటలు, కవితలు, ప్రత్యేక కథనాలను రూపొందించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు ప్రత్యేక సంచికను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అభ్యుదయ కవులు, రచయితలు, వామపక్ష అభిమానులు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

# అలుపెరగని నిరంతర శ్రామికుడు మంత్రి తుమ్మల

- శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు







**సత్తుపల్లి, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారంలో, అభివృద్ధిలో అలుపెరగని నిరంతర శ్రామికుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శాశ్వతమైన గుర్తింపును ఇచ్చాయని గుర్తు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చలసాని సాంబశివరావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణయ్య, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, తుమ్మల అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసంతో ఆరోగ్యం

- ఖమ్మం సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు
- విహార యాత్రకు వెళ్లిన తలసేమియా చిన్నారులు







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి వ్యక్తి మానసిక ఉల్లాసంతో జీవిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని సీటీసీ అడిషనల్ డీసీపీ ఇ. విజయ్‌బాబు అన్నారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల బీచ్ విహారయాత్రకు తీసుకెళ్లారు. బీచ్ వద్ద చిన్నారులకు సదుపాయాలు కల్పించిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారుల ఆరోగ్యంతోపాటు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు సంకల్ప చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. చిన్నారులకు తమలోపాన్ని గుర్తు చేయకుండా నిత్యం సరదాగా సాధారణ వ్యక్తుల్లా గడిపేలా తల్లిదండ్రులు వ్యవహరించాలని సూచించారు. చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలతోపాటు వారి అవసరాలను గుర్తించి తీరుస్తున్న సంకల్పకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. చిన్నారులతో ఒకరోజు సరదాగా గడపడం మానసిక తృప్తిని ఇచ్చిందని, వీరి కోసం తన వంతుగా సంకల్పతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులను విహార యాత్రలకు తీసుకెళ్తుంటామని అన్నారు. చిన్నారులు బీచ్ లో సరదాగా గడపడం తమకు చాలా తృప్తినిస్తుందని, వారిని సంతోషంగా ఉంచడం తమ సంస్థ లక్ష్యమని అన్నారు. బీచ్ వద్ద చిన్నారులకోసం సౌకర్యాలు కల్పించిన అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షు రాలు పి.పావని, బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత రైతులందరికీ పంట నష్టపరిహారం చెల్లించాలి

**రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



**కల్లూరు, నవంబర్15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం పరిధిలో చెన్నూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలు తుఫానుల కారణంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటలకు సమగ్ర మద్దతు ధర ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు .ఒక్కో ఎకరాకు 10 నుండి 14 క్వింటాళ్లు దిగుబడి వచ్చే పత్తి రెండు క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చిందని అన్నారు. పండిన ఈ కొద్ది పంటను కూడా సి సి ఐ నిబంధనలను మార్చి రైతుల వద్ద ఉన్న పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .గత సంవత్సరం వరి పంటకిస్తున్న బోనస్ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని గత సంవత్సర బోనస్సు ఈ సంవత్సరం ఇవ్వాల్సిన బోనస్సు రైతులకు తక్షణమే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సయుక్తా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం జిల్లా కేంద్రంలో రైతుల ప్రదర్శన ఉంటుందని అన్నారు. పంటలకు సమగ్ర మద్దతు ధర లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం ఆర్థికంగా నష్టపోతున్నారని ఎరువులను రైతులకు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం కూడా మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పి రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నారని ఆయన విమర్శించారు .కేరళలో వామపక్ష ప్రభుత్వం అధికారం ఉందని అక్కడ రైతులకు ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ఇస్తూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ రైతులను ఆదుకుంటుందని, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం రైతాంగని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను వల్ల రైతులు పంటలు నష్టపోయిన వాటికి సర్వే చేసి నష్టపరిహారం చెల్లించవలసి ఉందని అటువంటి పనిని ప్రభుత్వం చేపట్టలేదని వారు విమర్శించారు. పంటలకు సమగ్ర మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు ప్రతి సంవత్సరం ఆర్థికంగా తీవ్రమైన నష్టానికి గురవుతున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎంతో కొంత ఇన్సూరెన్స్ ఉపయోగపడు తుందని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొని నష్టపోయిన పంటలకు రైతులకు నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు రైతు సంఘం నాయకులు మాదల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావు రైతులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ప్రదర్శన, సభ





**10 లక్షల మందికి శతాబ్ది ఉత్సవ సందేశం**

**జన సేవాదళ్ శిక్షణ ప్రారంభ సభలో బాగం**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 15 (పీసిడబ్ల్యు న్యూస్) :** ఖమ్మం జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రదర్శన, బహిరంగసభ నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను, సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు పెరుగుతున్న కమ్యూనిస్టుల అవసరానికి అనుగుణంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సిపిఐ ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్బండ్పై జరుగుతున్న శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ.. డిసెంబర్ 26న జరిగే ప్రదర్శనలో 10 వేల మంది యువ కమ్యూనిస్టులు, జన సేవాదళ్ కార్యకర్తలు కదం తొక్కనున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 వేల మందికి శిక్షణ ఇస్తున్నామని హేమంతరావు తెలిపారు. ఇప్పటికే శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారం సాగుతుందని ఈ నెల 21న రాష్ట్ర స్థాయి జాతా, ఖమ్మం జిల్లాలో పర్యటించనుందని హేమంతరావు తెలిపారు. సూర్యాపేట జిల్లా నుంచి 21న నేలకొండపల్లిలోకి ప్రవేశిస్తుందని నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. జన జాగృతిలో భాగంగా ఖమ్మంజిల్లాలోనూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మూడు జాతాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వందేళ్లలో కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు పెరుగుతున్న కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా యువతరాన్ని కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షించేందుకు 10 లక్షల మందికి మహాసభ సందేశాన్ని అందించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కళా రూపాలను రూపొందిస్తున్నామని తెలిపారు. సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించడంతో పాటు ప్రత్యేకంగా వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి అమరులైన వారితో పాటు సాయుధ తెలంగాణ పోరాట కాలంలో అశువులు బాసిన అమరుల చరిత్ర ప్రతిభింభించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ శిబిరానికి శిక్షకులుగా రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్ వ్యవహరించగా ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు మామిళ్ల శ్రీనాథ్, మద్దోజు శ్రవణ్, చింతల రమేష్ పాల్గొన్నారు.

# చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో చెరువులు, కుంటల గుర్తింపు పై అధికారులతో సమావేశం**

**హన్మకొండ,నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్) ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యా చరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగు నీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగు నీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగు నీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన సండ్ర





**కల్లూరు, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో గల బత్తులపల్లి గ్రామానికి చెందిన బొగ్గుల వసంతరెడ్డి, ధనలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు సాయి ప్రసన్నారెడ్డి, సంగీతాల వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై నూతన దంపతులును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినారు. **మాజీ ఎమ్మెల్యే సండ్ర 'లైఫ్ కేర్ హాస్పిటల్' సందర్శన..**

సత్తుపల్లి మండల పరిధిలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఖాసీం షేక్ (యం.డి జనరల్ మెడిసిన్) నూతనముగా ఏర్పాటుచేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ను సందర్శించి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెదకంటి రామకృష్ణ, కొర్ర రాములు, కొర్ర కృష్ణ, బొగ్గుల రామిరెడ్డి, సిహెచ్ కిరణ్, తల్లపురెడ్డి శివరాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శీలం వెంకటరెడ్డి, ఉపేంద్ర, నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణరెడ్డి, మల్లూరి అంకంరాజు, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్నారెడ్డి



**రామడుగు.నవంబర్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంగోపాల్ రావుపేట్ కు చెందిన దాసరి రాజమణి కనుకయ్య నూతన ఇందిరమ్మ ఇంటికి గోపాల్ రావుపేట్ తాజా మాజి సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు పేదలకు ఉండడానికి ఇందిరమ్మ ఇళ్లు తినడానికి సన్న బియ్యం ప్రయాణానికి ఉచిత బస్సు ఇంటి వెలుతురు కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్ రెండులక్షల లోపు పేదరైతుల కోసం రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట కార్యదర్శి శ్రీనువాస్ ఇందిరమ్మ కమిటి సభ్యులు రేణికుంట బాపు రాజునేరెళ్ల కవిత రాజుశ్రీనివాస్ అలువాల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మోడల్ సాధించిన జానకి దేవికి సన్మానం



**రామడుగు నవంబర్ 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్రావుపేటలోనిశ్రీ ప్రగతి పాఠశాలలోఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు జానకి దేవి ఇంగ్లీష్ విభాగంలో 2019-20 బ్యాచ్ లో శాతవాహన యూనివర్సిటీ నుండీ మాస్టర్ డిగ్రీ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ గోల్డ్ మెడల్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం శ్రీ ప్రగతి పాఠశాలలో గోల్డ్ మేడం సాధించిన జానకి దేవిని పాఠశాల యాజమాన్యం శాలువా కప్పిసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి భూమయ్య గోవర్ధన్ రెడ్డి తిరుపతి గౌడ్ రాజు ఇంచార్జెస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వివాహ వేడుకకు హాజరైన ఎంపీ రఘునందన్ రావు...



**కరీంనగర్ టౌన్ నవంబర్ 15(పిసి డబ్ల్యూ న్యూస్)** కరీంనగర్ పట్టణంలోని వి కన్వెన్షన్‌లో శనివారం రాత్రి జరిగిన వివాహ మహోత్సవానికి బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి ప్రసాద్ రావు కుమారుడు కార్తీక్ రావు%-%అమూల్య వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు శ్రీధర్ రావు కూడా పాల్గొన్నారు.

# మంత్రి జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

● ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు







**కల్లూరు, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణం కేంద్రంలో టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, చేనేత సహకారశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఎఎంసి చైర్మన్ బాగం నీరజాదేవితో కలసి ప్రారంభించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బాంధవ్యుడు, నిరంతర శ్రామికుడు అని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని టిటిడి కళ్యాణ మండపంలో 'తిరువూరు శంకర్ నేత్ర వైద్యాలయం' వారిచే అన్ని రకాల కంటి జబ్బులకు సంబంధించి సుమారు 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏ ప్రాంతానికి వెళ్లిన, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఇచ్చిన మాటకు కట్టుబడి దానికోసం నిరంతరం పాటుపడే వ్యక్తని, 40 ఏండ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు లక్కినేని కృష్ణ, శ్రీమన్నారాయణ, బంకా బాబు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, బైర్ల కాంతారావు, యాకూబ్‌అలి, మర్సకట్ల బాలరాజు, మచ్చ వెంకటేశ్వరావు, పెద్దబోయన శ్రీనివాసరావు, ఆల్లకుంట నరసింహారావు, ఉబ్బన రాంబాబు, నోటీ కృష్ణారెడ్డి, కుంచాల గురవయ్య, ఎనుముల రాము, కంచపోగు ఉపేందర్, కొత్తపల్లి వీరేంద్ర పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మిక్కిలినేని నరేందర్ కుటుంబానికి ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీలారాణి శుక్రవారం మృతి చెందగా.. విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేంద్ర దంపతులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనకి చేసిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో





**తొర్రూర్ ప్రతినిధి,నవంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా అదనపు కలెక్టర్ లెనిన్ వచ్చల్ టో ప్పో శనివారం తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ధాన్యాన్ని, రిజిస్టర్ లను పరిశీలించి రైతులతో మాట్లాడారు, ప్రభుత్వం సూచించిన విధంగా కేంద్రాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్, కుర్చీలు సదుపాయాలు కల్పించాలని సూచించారు, రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని పకడ్బందీగా ఉండాలన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్సు, ప్యాడి క్లీనర్స్ వేయింగ్ మిషన్స్ మ్యాచ్చర్స్ మిషన్లు గన్ని సంచులు లను సిద్ధంగా ఉంచుకోవాలని,ప్రస్తుత వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ జాగ్రత్తపరిచాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల రైతులను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, సన్న వడ్లు, దొడ్డు వడ్లు, కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రత్యేక అధికారులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు నిర్వహించి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, అదనపు కలెక్టర్ వెంట సెంటర్ నిర్వాహకులు మురళి, కే రమేష్, ఉన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ






**హన్మకొండ,నవంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్న పేట ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఏమైనా సహాయం చేయాలనే మంచి ఆలోచనతో ఒక దాత 25,000/-రూ.. విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. పిల్లలకు సేవ చేయాలనే దృడ సంకల్పం తో 50 మంది పిల్లలకు సహాయన్నందించారు. ఈ కార్యక్రమానికి దేవన్న పేట పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యా యులు గుండా ప్రభాకర్, ఆర్. సురేఖ, దాత ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**ఖమ్మం నగరంలోని మామిళ్ళగూడెం 49 డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రశాంతమైన ఖమ్మం కోసం ప్రజాప్రభుత్వ పనిచేస్తుందని, నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం స్థానిక 49 డివిజన్ మామిళ్ళగూడెం లో మున్సిపల్ సాధారణ నిధులు 247 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికంగా ఉన్న వృద్దురాలిని మంత్రి అప్యాయంగా పలకరిస్తూ పింఛను వస్తుందా, సన్నబియ్యం ఇస్తున్నారా అని ఆరా తీసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరాభివృద్ధి లో నా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, పది కాలాల పాటు నాణ్యత ఉండేలా భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా అభివృద్ధి ఉంటుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజా భాగస్వామ్యం తోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని అన్నారు. ప్రజల అంగీకారంతోనే నగరంలో రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరిస్తే, నష్టపోయే ప్రజలకు మంచి పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొటేటర్ దుద్దూకురి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి

**● ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి**









**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహాత్మాగాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వందేమాతరంఏ150 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1,156 విగ్రహాల ప్రదర్శన, 156 చరకాల ప్రదర్శన నిర్వహించి, ఖమ్మం జిల్లా కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు. అలాగే భారతదేశ స్వతంత్రం, వందేమాతర గీతం విశిష్టతను తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువకులే రేపటి పౌరులు అని, భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉందని అన్నారు. యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నేత తుమ్మల యుగంధర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి, మహిళా సభ్యురాలు శ్రీలక్ష్మి, గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అప్సర్, స్టేట్ సెక్రటరీ మదన్మోహన్, ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక, ఉపాధ్యక్షులు వెరమారెడ్డి, సంతోష్ రెడ్డి, అడ్వైజర్ దయాకర్ రెడ్డి, అనిపర్తి శ్రీకాంత్, రాజ్ కుమార్, షేక్ ఖలీల్, మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# మధుమేహ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి




**● ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్**

**కల్లూరు, నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మధుమేహ వ్యాధి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్ పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ... మధుమేహ వ్యాధి నివారణకు ప్రజలు పాటించవలసిన ఆరోగ్య పద్ధతుల గురించి వివరించారు. మధుమేహ వ్యాధి గ్రస్తులకు అధిక దాహం, తరచుగా మూత్రం రావడం, ఎక్కువగా ఆకలి వేయటం, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, నీరసం త్వరగా అలసట చెందటం, కంటి చూపు మసకబారటం, తరచుగా ఇన్ఫెక్షన్లకు గురవ్వటం, ముఖ్యంగా చర్మవ్యాధులు మూత్రపిండాల వ్యాధుల బారిన పడటం జరుగుతుందని తెలిపారు. **తీసుకోవలసిన జాగ్రత్తలు :** మధుమేహ వ్యాధి విషయంలో సమయానుకూలంగా రక్త పరీక్షలు చేయించుకోవడం వైద్యులు చెప్పిన మందులు తీసుకోవడం, ఉపవాసాలు మానివేయటం, సొంత వైద్యం చేసుకోకుండా ఉండటం బరువును నియంత్రించుకోవడం పొగ, మద్యం సేవించడం మానేయాలని, ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు తప్పనిసరిగా నడవాలని తెలియజేసారు. మధుమేహ నివారణ కొరకు శరీర బరువును నియంత్రించుకోవడం చక్కెర, స్వీట్లు, కూల్డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానివేయాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తీసుకోవటం, పనిఒత్తిడి తగ్గించుకునే విధంగా ఉండటం ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ప్రతిరోజూ పాటిస్తూ మంచి ఆహారం తీసుకొని జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ యొక్క మధుమేహ వ్యాధినీ నియంత్రించుకోవడం సులభ మార్గం అన్నారు. ఇట్టి విషయంపై ప్రజలందరూ మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉన్నట్లయితే ఆరోగ్యంగా ఉండగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ రామారావు, సీహెచ్వో రాణి, స్టాఫ్ నర్స్ సుహాసిని, సిబ్బంది చార్లెస్, అనూష, అక్తర్, దుర్గ , లాలయ్య పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాదాద్రి నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన బత్తిని మల్లేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,గౌడ సొసైటీ సభ్యుల ఆర్థిక సహకారంతో శనివారం ఆత్మకూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయంనీ అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, త్వరలోనే మల్లేష్ భార్యకు జీవన ఉపాధి కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్,గౌడసంఘం రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, కల్లుగీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్,గౌడ సంఘం కార్యదర్శి బొడిగె వెంకన్న గౌడ్,గౌడ సంఘం కోశాధికారి రంగస్వామి గౌడ్,గౌడ సంఘం డైరెక్టర్లు బత్తిని నరసయ్య గౌడ్, బూడిది రాజు గౌడ్,గౌడ సంఘం సభ్యులు బూడిది స్వామి గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, బూడిది శేఖర్ గౌడ్,బూడిది రామకృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

## సిద్దేశ్వర్ కాటన్ మిల్ దళారులకు కొమ్ము కాస్తున్న యజమాన్యం

**యాదాద్రి నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని సిద్దేశ్వర కాటన్ మిల్ లో రైతులు ప్రత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేసుకొని మిల్లుకు తీసుకొని రాగా రైతులకు తేమ శాతం ఎక్కువ ఉందని రంగు మారిందని కాయలు కాయలు ఉందని రిజెక్ట్ చేస్తున్నారు.సీసీఐ అధికారులను పక్కన కూర్చోబెట్టి మిల్లు యాజమానులే మ్యాచర్ చూస్తూ పత్తిని సెలెక్ట్ చేస్తున్నారు.రిజెక్ట్ అయిన పత్తిని మిల్లు యాజమాన్యం ప్రైవేట్ లో 5500 నుండి 6000 వరకు కొనుగోలు చేస్తున్నారు.ఆ కొనుగోలు చేసిన పత్తిని వాళ్లకు సంబంధించిన రైతుల పేరు మీద హుజూర్నగర్ ఆలియా ఆలేరు ప్రాంతాల రైతుల పేర్ల మీద స్లాట్ బుక్ చేసుకొని సీసీఐలో అమ్ముకుంటున్నారు. దయచేసి రైతులని కాపాడాలని దళారుల వ్యవస్థను అరికట్టాలని అధికారులను ఆత్మకూరు(ఎం) మండల భారతీయ జనతా పార్టీ శాఖ తరపున వేడుకుంటున్నామని అన్నారు.

## బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరుతో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు

**యాదాద్రి నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) నిబంధనల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది కానీ ప్రస్తుతం ఇది చెల్లదు.ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్బీఐ కస్టమర్ కేర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

## నాగార్జున స్కూల్లో ప్లే స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామన్నపేటలోని నాగార్జున పాఠశాల ప్లే స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం . విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు జమీల్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, అక్రమ్, రామన్నపేట మాజీ సర్పంచ్ శిరీష శిరీషపృధ్విరాజ్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్. నాగరాజు పాఠశాల సిబ్బంది మరియు తదితరుల పాల్గొన్నారు.

## నంద్యాల బిక్షం రెడ్డిని పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**యాదాద్రి నవంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చెయ్యి విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట మండలం సింగిల్ విండో చెర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డిమాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి జిల్లా నాయకులు రామిని రమేష్ తదితరులు పాల్గొన్నారు




# అవతార్-3 వచ్చేస్తోంది..
## రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.
గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# హైదరాబాదులో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్
## 2027 వేసవిలో రిలీజ్



యావత్ భారత సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లోని ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన అతిపెద్ద అప్‌డేట్ వచ్చేసింది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ఖరారు చేసింది. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్‌ను 2027 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శనివారం అట్టహాసంగా నిర్వహించిన 'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్‌లో ఈ కీలక ప్రకటన చేశారు.
ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ, యువ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కేఎల్ నారాయణ మాట్లాడుతూ 15 ఏళ్ల తన నిరీక్షణను పంచుకున్నారు. "పదిహేనేళ్ల క్రితం రాజమౌళిగారితో సినిమా చేద్దామని అడిగాను, ఆయన వెంటనే ఒప్పుకున్నారు. కానీ ఇంత సమయం పడుతుందని మేమిద్దరం ఊహించలేదు. ఈ మధ్యలో ఆయనకు 'ఈగ', 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి భారీ విజయాలు వచ్చాయి. దర్శకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగినా, అప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు. సూపర్‌స్టార్ కృష్ణగారి లాగే మహేశ్ బాబు కూడా నిర్మాతల హీరో. ఇన్నేళ్లు ఓపికగా ఎదురుచూశారు. ఈ సినిమాలో భాగమైనందుకు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సినిమా సహ నిర్మాత, రాజమౌళి-రమా దంపతుల తనయుడు కార్తికేయ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఇంత పెద్ద ప్రాజెక్ట్ ఇంత త్వరగా వస్తుందని నేను ఊహించలేదు. ఇందులో పనిచేస్తున్న వారందరూ లెజెండ్స్. ఇది నాకు దక్కిన అదృష్టం. ఈ సినిమాతో భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి, ప్రపంచ ప్రేక్షకులను భారత సినిమా వైపు చూసేలా చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ కోసం 15 ఏళ్లు వేచి చూసిన కేఎల్ నారాయణ గారికి నా ధన్యవాదాలు" అని కార్తికేయ అన్నారు. ఆయన మాటలకు తల్లి రమా రాజమౌళి కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. ప్రముఖ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ సినిమాకు సంబంధించిన కొన్ని యాక్షన్ సన్నివేశాలను చూశాను. అందులో సీజీ లేదు, డబ్బింగ్ లేదు, రీ-రికార్డింగ్ కూడా లేదు. అయినా మహేశ్ నటనను చూసి మంత్రముగ్ధుడిని అయిపోయాను. అదొక మరచిపోలేని అనుభూతి. కొన్ని సినిమాలను మనుషులు తీస్తారు, కానీ కొన్ని సినిమాలు దైవ నిర్ణయం వల్ల రూపుదిద్దుకుంటాయి. రాజమౌళి గుండెపై హనుమంతుడు ఉన్నాడు. ఆయనే కర్తవ్యాన్ని బోధిస్తూ ఈ ప్రాజెక్టును మా ద్వారా నడిపిస్తున్నాడు" అంటూ సినిమా స్థాయిని, మహేశ్ నటనలోని తీవ్రతను కొనియాడారు. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ ప్రకటనలతో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..



టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్''.. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

## 'అఖండ 2'లో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారు: బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ సినిమాలో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారని కథానాయకుడు బాలకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను వెంట తీసుకెళ్లి ఈ సినిమాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ముంబైలో చిత్ర బృందం ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా "రంగ రంగ శంభు లింగ ఈశ్వర" అంటూ సాగే భక్తి గీతాన్ని విడుదల చేశారు. ఎస్.ఎస్. తమన్ స్వరపరిచిన ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించగా, శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ అద్భుతంగా ఆలపించారు.
ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది విజయవంతమైన కలయిక. మేమిద్దరం కలిసి చేసిన గత మూడు చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇది మాకు నాలుగో సినిమా" అని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఇది కేవలం సినిమా కాదు, భారతదేశ ఆత్మ. మన ధర్మం. అత్యంత శీతల వాతావరణంలో మేమంతా స్వెటర్లు వేసుకుని చిత్రీకరణలో పాల్గొంటే, బాలకృష్ణ గారు మాత్రం ఒక మామూలు పంచె కట్టుతో నటించారు. అది నటన పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. శివయ్యే మా వెనకుండి ఈ సినిమాను పూర్తి చేయించాడు" అని వివరించారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో తమన్, ఆది పినిశెట్టి, కైలాశ్ ఖేర్, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు. లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది.

## అన్నీ తెలుస నుకుంటే పప్పులో కాలేసినట్లే!

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను. తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్దమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు.




## ట్రెండింగ్ లో నెంబర్ వన్ గా రామ్ చరణ్ 'చికిరి' సాంగ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాట యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన రోజు నుంచే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ పాట, తాజాగా 75 మిలియన్లకు పైగా వ్యూస్‌ను, 1.44 మిలియన్లకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ మ్యూజిక్ ట్రెండింగ్‌లో ఈ పాట నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండటం విశేషం. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ మెలోడీకి ప్రముఖ గాయకుడు మోహిత్ చౌహాన్ తన గాత్రంతో ప్రాణం పోశారు. బాలాజీ అందించిన సాహిత్యం పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ఈ పాట విజయం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.